మృతుల కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ

సాయమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

దేవరుప్పుల, సెప్టెంబర్ 28: మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మండలంలోని పలు గ్రామాల్లో శనివారం పర్యటించారు. నల్లగుంట తండాకు చెందిన బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బానోత్ సంతోష్ నానమ్మ బానోత్ సాయమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం దశదిన కర్మ నిర్వహించగా సాయమ్మ చిత్రపటానికి ఎర్రబెల్లి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీత్యాతండాలో బీఆర్ఎస్ కార్యకర్త భూక్యా బాపూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. దేవరుప్పులలో దొంత రాంమోహన్ తండ్రి ఇస్తారి (80), మన్‌పహాడ్‌లో మామిళ్ల ముత్తయ్య అనారోగ్యంతో మృతి చెందగా ఎర్రబెల్లి సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, ధరావత్ రాంసింగ్, చింత రవి, కృష్ణమూర్తి, వరద రాజేశ్వర్‌రావు, మధు, ఎర్రయ్య, రాజన్న, భోజ్యా, సీతారాం, నరేశ్, కిరణ్, చిలుపురం సోమయ్య పాల్గొన్నారు.

కొడకండ్లలో..

కొడకండ్ల : మండల కేంద్రానికి చెందిన ఓ పత్రికా విలేకరి నేతి ఉపేందర్ తల్లి నేతి శశిరేఖ (80) శనివారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అంతిమ యాత్రలో పాల్గొని మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల నాయకులు ఉన్నారు.

కక్షిదారులకు రాజీయే రాచమార్గం : జడ్జి

మాట్లాడుతున్న జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి రవీంద్రశర్మ

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 28 : కక్షిదారులకు రాజీయే రాచమార్గం అని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ డీ రవీంద్ర శర్మ అన్నారు. శనివారం జిల్లా కోర్టు ఆవరణలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. రవీంద్ర శర్మ మాట్లాడుతూ కక్షిదారులు కేసును రాజీ చేసుకోవడం వల్ల వారి సమయంతో పాటు డబ్బు కూడా ఆదా అవుతుందని తెలిపారు. ఇరువర్గాలకు కేసు గెలిచామన్నా సంతృప్తి కలుగుతుందని పేర్కొన్నారు. అనంతరం వివిధ కేసుల పరిష్కారానికి మొత్తం నాలుగు బెంచ్‌లను ఏర్పాటు చేశారు. మొదటి బెంచ్‌కి జడ్జిగా రవీంద్రశర్మ, మెంబర్‌గా అడ్వకేట్ చంద్రశేఖర్ వ్యవహరించారు. రెండో బెంచ్‌కి సీనియర్ సివిల్ జడ్జి విక్రమ్, మెంబర్‌గా సీహెచ్ కిరణ్ కుమార్, మూడో బెంచ్‌కి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సుచరిత, మెంబర్‌గా రేఖ, నాలుగో బెంచ్‌కి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి సందీప, మెంబర్‌గా అడ్వకేట్ కవిత వ్యవహరించారు. జిల్లావ్యాప్తంగా సివిల్ కేసులు 192, క్రిమినల్ కేసులు 958, ప్రీ లిటిగేషన్ కేసులు 1827 కలిపి మొత్తంగా 2977 కేసులను పరిష్కరించి, రూ.1,58,01,568ను బాధితులకు ఇప్పించారు. ఈ కార్యక్రమంలో వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చంద్రరుషి, ఏసీపీలు, అడ్వకేట్లు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

CHANGE OF NAME
★ I, RAVINDAR REDDY POTHIREDDY S/o PAPIREDDY POTIREDDY (New Name), previously called RAVINDER REDDY POTIREDDY S/o PAPIREDDY POTIREDDY (Old Name), and R/o H.No. 8-2-70/43A, Writer Basthi, Gollagudem, Kothagude, Bhadradri Kothagudem Dist.-507101. T.S., India and solemnly declare.
NTW-000

CHANGE OF NAME
★I, SRI LATHA POTHIREDDY W/o RAVINDAR REDDY POTHIREDDY (New Name), previously called SHRILATA POTIREDDY W/o RAVINDER REDDY POTIREDDY (Old Name), and R/o H.No. 8-2-70/43A, Writer Basthi, Gollagudem, Kothagude, Bhadradri Kothagudem Dist.-507101. T.S., India and solemnly declare.
NTW-000

BUSINESS OFFER
★మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతినెలా ఆదాయం కావాలా? మీ దుకాణానికి ప్రచార ప్రకటనలు జోడించి ప్రతినెలా 7,000/- ఇస్తాము. Ph: 9948000371, 9948000373.
NT-338751-All

CHANGE OF NAME
I, ETURI LAXMI NARSIMHA RAO (NEW NAME), PREVIOUSLY CALLED ETURI LAXMI NARASIMHA RAO (OLD NAME) and R/o H.No. 6-4-38, BRAHMANAWADA, HANAMKONDA, HANUMAKONDA 506001, T.G, INDIA AND SOLEMNLY DECLARE.

PLOT FOR SALE
★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

WANTED PLOTS
★హైదరాబాద్, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జనవైతన్య, గ్రీన్‌సిటీ, హౌంట్ ఒపేరా, సింగరేణికాలనీలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-336725-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

మానవులతోపాటు ప్రతి ప్రాణికి జీవించే హక్కుంది

జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 28 : మనుషులతో పాటు కుక్కలు, ఇతర ప్రాణులకు జీవించే హక్కు ఉందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. ప్రపంచ రేబీస్ దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని ధర్మకంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పశువైద్య, పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ వీధి కుక్కలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పెంపుడు కుక్కలకు జంతు ప్రేమికులు ఎప్పటికప్పుడు వ్యాక్సిన్స్ వేయించాలని ఆయన సూచించారు. కుక్క కాటు వల్ల కలిగే ఇబ్బందులపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రేబీస్ వ్యాధి సోకకుండా సరైన వైద్యచికిత్స పొందాలన్నారు. వీధి కుక్కలు సంచరించే ప్రాంతాల్లో చిన్న పిల్లలు, వృద్ధులు ఒంటరిగా బయటకు వెళ్లకుండా గమనించాలని తెలిపారు. వీధి కుక్కలు ఎక్కువగా సంచరిస్తున్న ప్రాంతాలపై సంబంధిత మున్సిపల్ అధికారులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని పశువైద్య శాలల్లో రేబీస్ టీకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. కుక్కలు పెంచుకునే వారు దానికి సంబంధించిన లైసెన్స్‌ను కూడా పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్య, పశు సంవర్ధకశాఖ అధికారి వై రాధాకిషన్, డాక్టర్ వై నర్సయ్య, డాక్టర్ దేవేందర్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కళాశాల ప్రిన్సిపాల్ పావని కుమారి, డాక్టర్ శ్రీకాంత్, టీఎన్జీవోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెల శ్రీనివాస్, హఫీజ్, విజయ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

విద్యతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ధర్మకంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన సందర్శించారు. కళాశాల పరిసరాలతో పాటు తరగతి గదులను పరిశీలించారు. మౌలిక వసతులపై ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రెగ్యులర్‌గా కాలేజీకి హాజరుకావడంతో పాటు అధ్యాపకులు బోధించే సబ్జెక్టులను శ్రద్ధగా వినాలని విద్యార్థులకు సూచించారు. కష్టపడి చదివితేనే భవిష్యత్‌లో అనుకున్న లక్ష్యాన్ని సులభంగా చేరుకోగలమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పావని కుమారి, అధ్యాపకులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట, లింగాలఘనపురంలో మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖాధికారి రాము

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి : డీఈవో

బచ్చన్నపేట, సెప్టెంబర్ 28 : ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో రాణించాలంటే పోటీతత్వం ఉండాలని జిల్లా విద్యాశాఖాధికారి రాము అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన ఎస్‌జీఎఫ్ఐ మండల స్థాయి క్రీడల ముగింపు సమావేశం జరిగింది. ప్రధానోపాధ్యాయుడు వెంకట్‌రెడ్డి అధ్యక్షత వహించగా అతిథులుగా కేబీఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు కొండి వెంకట్ రెడ్డి, నోడల్ అధికారి వెంకట్‌రెడ్డి హాజరయ్యారు. డీఈవో రాము మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బీఆర్ఎస్ నేత కొండి వెంకట్‌రెడ్డి జ్ఞాపికలను అందించారు. కబడ్డీ సీనియర్ విభాగంలో ప్రథమ స్థానంలో ఆదర్శ పాఠశాల, జూనియర్ విభాగంలో పోచన్నపేట ఉన్నత పాఠశాల, ఖోఖో సీనియర్స్‌లో ఆదర్శ పాఠశాల, జూనియర్ విభాగంలో కట్కూర్ ఉన్నత పాఠశాల, వాలీబాల్‌లో కట్కూర్ ప్రథమ, ఇటికాలపల్లి ద్వితీయ, అండర్-17 వాలీబాల్‌లో కొన్నె, జూనియర్స్‌లో వాణి ఉన్నత పాఠశాల ప్రథమ బహుమతి సాధించాయి. కార్యక్రమంలో పీడీ జ్యోతి, ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : క్రీడలు విద్యార్థుల్లో మానసికోల్లాసం కలిగిస్తాయని డీఈవో రాము అన్నారు. మండలకేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో శనివారం జరిగిన మండలస్థాయిక్రీడాకారుల ఎంపికలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. 14 నుంచి 17 సంవత్సరాలలోపున్న విద్యార్థులకు 68వ స్కూల్‌గేమ్స్‌లో క్రీడా విద్యార్థులను ఎంపిక చేస్తున్నామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి ఖోఖో,కబడ్డీ, వాలీబాల్ క్రీడల కోసం 310 మంది విద్యార్థులు పాల్గొన్నారని ఆయన వివరించారు. ఎంఈవో విష్ణుమూర్తి, హెచ్ఎంలు మల్లికార్జున్, శ్రీలత, కిష్టయ్య, అశోక్, గోర్‌సింగ్, ఇంద్రసేనారెడ్డి, శరత్, సుశీల, సుధారాణి, విజయలక్ష్మి పాల్గొనగా, జీడికల్ వాస్తవ్యులు కృష్ణమూర్తి భోజన వసతిని కల్పించారు.

దేవరుప్పులలో..

దేవరుప్పుల : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నేతృత్వంలో మండల స్థాయి క్రీడోత్సవాలు చినమడూరులో శుక్ర, శనివారాల్లో నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన సాయి ప్రశాంతి విద్యానికేతన్ నుంచి 39 మంది విద్యార్థులు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ విభాగాల్లో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరెస్పాండెంట్ తోటకూరి పాండుకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తోటకూరి స్వప్న, పీఈటీ రవికుమార్, ఉపాధ్యాయులు కలీల్, మహేశ్ పాల్గొన్నారు.

మోదీ పాలనలో మహిళలకు రక్షణ కరువు : ఐద్వా

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 28 : ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో దేశంలోని మహిళలకు రక్షణ కరువైందని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఇర్రి అహల్య అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఐద్వా పట్టణ కమిటీ రెండో మహాసభలు జరిగాయి. అహల్య మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ పెద్దలు 'బేటీ బచావో, బేటీ పడావో' అని సూక్తులు పలుకుతున్నారు తప్ప, పసిపిల్లలు వయసుతో నిమిత్తం లేకుండా మహిళలపై జరిగే అత్యాచారాలపై చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మహిళలకు సంక్షేమ పథకాలను అమలు చేయడం లేదన్నారు. అనంతరం ఐద్వా పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా బండ రమాదేవి, ప్రధాన కార్యదర్శిగా పండిళ్ల కల్యాణితో పాటు మరో 25 మంది సభ్యులతో కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మణి, సౌందర్య, మానస, కమల, బాలమణి, గౌసియా, నాగమణి, రజిత, లక్ష్మి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

కొండ చిలువను చంపిన రైతులు

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 28 : మండలం లోని తాటికొండలో రైతులు కొండ చిలువను చంపారు. శనివారం తాటికొండకు చెందిన రైతు బండ లింగయ్య రోజు మాదిరిగా వ్యవసాయ బావి వద్దకెళ్లాడు. పశువులకు పశుగ్రాసం వేసేందుకు గానుపండు గట్టిని తీస్తుండగా కొండ చిలువ కనిపించింది. వెంటనే పక్కనే ఉన్న రైతులను పిలువడంతో వారు వచ్చి కొండ చిలువను కొట్టి చంపారు. ఈ సంఘటనలో రైతుకు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

నేడు జిల్లాలో మంత్రి పొన్నం పర్యటన

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 28 : రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం జిల్లాలో పర్యటిస్తారని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. లింగాలఘనపురం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని మంత్రి పొన్నం మధ్యాహ్నం 2.30 గంటలకు ఆవిష్కరిస్తారని పేర్కొన్నారు. అనంతరం బీసీ సంక్షేమ, ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని కాటమయ్య రక్షా సేఫ్టీ కిట్స్‌ను మంత్రి పొన్నం చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేస్తారని తెలిపారు.

ఎనిమిది కాళ్ల గొర్రెపిల్ల జననం

బచ్చన్నపేట, సెప్టెంబర్ 28 : మండలంలోని బసిరెడ్డిపల్లిలో శనివారం ఎనిమిది కాళ్లతో గొర్రె పిల్ల జన్మించింది. వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన రాగిశెట్టి బుచ్చయ్యకు చెందిన గొర్రెకు ఎనిమిది కాళ్లు, రెండు శరీరాలతో జన్మించింది. దాదాపు రెండు గంటలు బతికిన గొర్రె పిల్ల అనంతరం చనిపోయింది. సమాచారం తెలుసుకున్న స్థానికులు పెద్ద ఎత్తున తరలివచ్చి గొర్రెపిల్లను చూశారు.

శిబిరాన్ని ప్రారంభిస్తున్న పోకల జమున

జనగామలో హెల్త్‌క్యాంపు

జనగామ, సెప్టెంబర్ 28 (నమస్తే తెలంగాణ) : స్వచ్ఛతాహి సేవ-2024లో భాగంగా శనివారం మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికుల ఆరోగ్య శిబిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో రవీందర్‌గౌడ్, కమిషనర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ వాంకుడోత్ అనిత, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

దాసన్నగూడెంలో పిచ్చి మొక్కలను తొలగిస్తున్న ఎంపీడీవో శ్రీనివాస్

లక్ష్మీనారాయణపురంలో పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి : జడ్పీ సీఈవో

లింగాలఘనపురం, సెప్టెంబర్ 28 : ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అప్పుడే వ్యాధులు దరిచేరవని జడ్పీ సీఈవో సరిత అన్నారు. స్వచ్ఛభారత్‌పై శనివారం మండలంలోని సిరిపురంలో మహిళా పొదుపు సంఘాలతో జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశమున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటే దవాఖానకు వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జలేంధర్‌రెడ్డి, ఎంపీవో రఘురామకృష్ణ, ఏపీఎం శంకరయ్య, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి : ఇంటి ఆవరణతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. మండలంలోని దాసన్నగూడెంలో శనివారం స్వచ్ఛతాహిసేవ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఆవరణతో పాటు గ్రామంలో పిచ్చి మొక్కలను తొలగించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి, సెప్టెంబర్ 28: పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని డీఆర్డీవో వసంత అన్నారు. మండలంలోని లక్ష్మీనారాణపురంలో శనివారం నిర్వహించిన స్వచ్ఛతాహిలో ఆమె మాట్లాడారు. ప్రజలు రోగాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో నీళ్లు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లయ్య పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు సేఫ్టీ మోకులపై గీత కార్మికులకు శిక్షణ

సేఫ్టీ మోకులపై శిక్షణ ఇస్తున్న రవీందర్

దేవరుప్పుల, సెప్టెంబర్ 28: కల్లు గీత కార్మికులు సేఫ్టీ మోకులను ధరించి తాటిచెట్లు ఎక్కాలని బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి రవీందర్ అన్నారు. మండలంలోని రాంభోజీగూడెంలో శనివారం మండల స్థాయిలో నిర్వహించిన శిక్షణకు ఆయా గ్రామాల గీత కార్మికులు తరలిరాగా సేఫ్టీ మోకులపై అవగాహన కల్పించారు. రవీందర్ మాట్లాడుతూ ఇటీవల అనేక మంది గీత కార్మికులు తాటి చెట్టు ఎక్కి ప్రమాదాలకు గురైన ఘటనలు ఉన్నాయని తెలిపారు. వీటి నివారణకు సేఫ్టీ మోకులను వాడాలన్నారు. ఎక్సైజ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ట్రైనర్ గూడ రవీందర్, మొల్గూరి సంతోష్‌కుమార్, కారుపోతుల అంజయ్య, వడ్లకొండ వెంకన్న, బాల్నె కార్తీక్ 335 మందికి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఉప్పునూల అయోధ్య, కార్యదర్శి పరీదుల భాస్కర్, సొసైటీ అధ్యక్షుడు గుర్రం రాంచంద్రు, గుర్రం అశోక్, రాంపల్లి యాదగిరి, ఉప్పునూతుల సత్తయ్య, పెదగోని సిద్దయ్య, గొడిశాల భిక్షపతి, మల్లేష్, వెంకన్న, నర్సయ్య, అంజయ్య, శ్రీనివాస్, సోమయ్య పాల్గొన్నారు.

వాహనదారులు ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలి

రఘునాథపల్లిలో మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్‌రెడ్డి

రఘునాథపల్లి, సెప్టెంబర్ 28 : వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ భీమ్ శర్మ నేతృత్వంలో మండల కేంద్రంలో శనివారం రాత్రి పోలీసులు కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలు తనిఖీ చేపట్టారు. ఏసీపీ భీమ్ శర్మ మాట్లాడుతూ వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను కలిగి ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపొద్దని, ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. తల్లిదండ్రులు చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వొవద్దని, తద్వారా ప్రమాదాలు కొనితెచ్చుకోవద్దని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులపట్ల .జాగ్రతగా ఉంటూ అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తుల సమాచారం అందించాలన్నారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే దొంగతనాలను నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రఘునాథపల్లి, స్టేషన్‌ఘన్‌పూర్ సీఐలు ఎడవల్లి శ్రీనివాస రెడ్డి, వేణు, ఎస్సైలు నరేశ్, శ్రవణ్, ఏఎస్ఐ రాజ మౌళి, హెడ్ కానిస్టేబుల్స్ సయ్యద్ నాసర్, మాధవ రావు, కానిస్టేబుల్స్ యుగంధర్, వీరేందర్, రాజు కుమార్ పాల్గొన్నారు.

సీపీఎం తాటికొండ కార్యదర్శిగా సుదర్శన్

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 28 : మండలంలోని తాటికొండ సీపీఎం శాఖ కార్యదర్శిగా సిద్దుల సుదర్శన్‌ను ఎన్నుకున్నట్లు మండల కార్యదర్శి మునిగల రమేశ్ తెలిపారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సీపీఎం గ్రామ మహాసభ సిద్దుల సుదర్శన్ అధ్యక్షతన జరిగింది. మునిగెల రమేశ్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న నడియాడిన తాటికొండ గ్రామాన్ని పర్యాట కేంద్రంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మరపాక మధు, ఉమ్మగొని రాజు, తుర్పాటి కనకయ్య, అనంతపురం బుచ్చయ్య, పూల శ్రీనివాస్, వైట్ల భిక్షపతి, అనంతపురం శంకర్ పాల్గొన్నారు.

పాలకుర్తిలోని సోమేశ్వరాలయంలో బ్రాహ్మణులు

సర్వజనహితం శైవగమ శాస్త్రం

పాలకుర్తి, సెప్టెంబర్ 29 : శైవగమ శాస్త్రం సర్వజనహితం అని పాలకుర్తి సోమేశ్వర లక్ష్మీనరసింహాస్వామి దేవస్థాన ముఖ్య అర్చకులు దేవగిరి అనిల్ శివాచార్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సోమేశ్వరస్వామి ఆలయంలో తెలంగాణ ఆదిశైవ బ్రాహ్మణ పండిత పరిషత్ సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ శైవగమ శాస్త్రం సర్వమానవాళి జీవనశైలికి మార్గదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థాన శైవాగమ పండితులు పరమేశ్వర శివాచార్య, శివకిరణ్ శివాచార్య, రవి శివాచార్య, దేవగిరి సునిల్‌శర్మ ,దేవగిరి సంతోష్‌శర్మ, దేవగిరి శ్యామ్‌శర్మ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

రఘునాథపల్లి, సెప్టెంబర్ 28: మండలంలోని ఎల్లారెడ్డిగూడెంలో గంపల గోపయ్య, ఆంధ్ర తండాకు చెందిన భూక్యా మంగమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న రఘునాథపల్లి ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు మృతుల కుటుంబసభ్యులను శనివారం పరామర్శించారు. 50 కిలోల చొప్పున బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ మండల అధ్యక్షుడు ముప్పిడి సాంబ మాట్లాడుతూ పేదలకు తమవంతు సాయం అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గండ్ర నవీన్, కుటుంబ భరోసా కన్వీనర్ కొయ్యడరాజు, సభ్యులు బిర్రు సతీశ్, పిట్టల మహేశ్, పసులాది రాజ్‌కుమార్, కిశోర్, ఉపేందర్, మంజునాథ్ పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్‌ను కలిసిన అసోసియేషన్ ప్రతినిధులు

బచ్చన్నపేట, సెప్టెంబర్ 28 : రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని శనివారం సీఎస్సీ విలేజ్ డిజిటల్ సేవా సొసైటీ ప్రతినిధులు కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నూతన రేషన్‌కార్డు రిజిస్ట్రేషన్, ఎడిట్ ఆప్షన్, మైగ్రేషన్, సొంత గ్రామానికి మార్పు వంటి సదుపాయాలను కల్పిస్తూ సీఎస్సీ ద్వారా సేవలందించేందుకు డిజిటల్ కేంద్రాలకు అవకాశం కల్పించాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షురాలు జ్యోతి, కార్యదర్శి రాపెల్లి వెంకటేశ్, ఉపాధ్యక్షులు వినాయక్, కోశాధికారి నాగరాజు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న కిరణ్‌కుమార్‌గౌడ్

రవీందర్‌గౌడ్ కుటుంబానికి పరామర్శ

నర్మెట, సెప్టెంబర్ 28: మండలంలోని వ